



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

- గ్రామాల్లో ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్యం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - దేవనకొండ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. ప్రతి గ్రామంలోనూ ప్రజల ఇంటి వద్దకే ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గురువారం దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని కలెక్టర్ పి.కోటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. 'ఫ్యామిలీ డాక్టర్' విధానంలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన 104 నూతన వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంబులెన్స్‌లోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి గుమ్మనూరు మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వంలోలాగా వైద్యం కోసం వైద్యుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్యం ప్రవేశపెట్టిన ఘనత వైసిపికి దక్కుతుందన్నారు. ఫ్యాక్షన్‌తో ఒకప్పుడు రగిలిపోయిన పి.కోటకొండ గ్రామంలో పోలీసులు తప్ప వైద్యాధికారులు వచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు 14 రకాల వైద్య పరీక్షలు, 67 రకాల మందులు సమకూర్చేలా వాహనంలో ఉండేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇతర రాష్ట్రాల పాలకులు, ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు 30 పడకల ఆస్పత్రికి, హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించేలా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడారు. నెలలో రెండు రోజులు ప్రతి సచివాలయం పరిధిలోని అనారోగ్య బాధితులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం నుంచి అంగన్వాడీ, పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. డిఎంహెచ్ఒ డాక్టర్ రామ గిడ్డయ్య, డిప్యూటీ డివిజన్ వైద్యాధికారి రఘురామరెడ్డి, ఆర్‌డిఒ మోహన్ దాస్, ఎంపిడిఒ గౌరీదేవి, తహశీల్దార్ సుదర్శనం, మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్‌పిటిసి కిట్టు, సర్పంచి బి.తిమ్మక్క, ఎంపిటిసి వెంకటలక్ష్మి, ఎంపిపి భర్త లుమాంబ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి నాయకులు ప్రేమనాథ్ రెడ్డి, కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు, హనుమంత రెడ్డి, కృష్ణ, లక్ష్మణ్ స్వామి, ఎల్‌కె.శ్రీను, రంగస్వామి, రాజన్న, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై చిత్తశుద్ధి కరువు...

- కొత్తవి రావు... పాతవాటికి నిధులివ్వరు..!
- భవిష్యత్తు తాగు, సాగునీరు ప్రశ్నార్థకం
- ప్రత్యామ్నాయం చూపని మున్సిపల్ అధికారులు

కర్నూలు జిల్లాలో కొత్త ప్రాజెక్టులు రావడం లేదు... పాత వాటి మరమ్మతులకు నిధులివ్వరు... పాలకులకు చిత్తశుద్ధి కరువవడంతో భవిష్యత్తులో సాగు, తాగునీటికి ఇబ్బందులు నెలకొనే అవకాశం ఏర్పడింది. ఉమ్మడి జిల్లా విడిపోయిన అనంతరం కర్నూలు పశ్చిమ ప్రాంతం మరింత ఎడారిగా మారుతోంది. జిల్లాకు ఆర్థిక వనరులు కూడా తగ్గిపోయాయి. అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో వలసలతో ఇప్పటికే గ్రామాలు ఖాళీ అయ్యాయి. భవిష్యత్తు ఇంకా ప్రమాదకరంగా మారనుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు...

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

పాలకులు జిల్లాకు కొత్త నీటి ప్రాజెక్టులు తీసుకు రాకపోగా ఉన్న ప్రాజెక్టులను సైతం మరమ్మతులు చేపట్టని దుస్థితి నెలకొంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీరు, ఖరీఫ్, రబీ పంటల సాగు నీటికి అడుక్కునే పరిస్థితి ఏర్పడింది. కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు పూర్తయితే నీటి సమస్యలు మరింత జఠిలం కానున్నాయి. రాయలసీమకు ముఖ్యంగా కర్నూలు జిల్లాకు ముప్పు తప్పదని నివేదికలు తెలుపుతున్నాయి. ప్రస్తుతం కర్నూలు నగర జనాభా 6.5 లక్షలుగా ఉంది. రోజుకు కనీసం తాగునీరు, రబీ పంటలకు 3 వేల క్యూసెక్కులు అవసరం. ఈ వేసవిలో నీటి అవసరం మరింత పెరిగే అవకాశం ఉంది. నీటిపారుదల శాఖాధికారులు సుంకేసుల, కెసి కెనాల్ కాలువలకు మరమ్మతులు చేపట్టాలని, నీటిని ఖాళీ చేసేలోపు మున్సిపల్ అధికారులు, తాగునీటి సరఫరా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని విన్నవించినా చలనం లేదని పేర్కొంటున్నారు. ఇదే తంతు కొనసాగితే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినట్లు సుంకేసుల కూడా పోతుందేమోనన్న అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి భవిష్యత్తులో తాగు, సాగు నీటికి సమస్యలు లేకుండా, వలసలు నివరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తుంగభద్ర దిగువ కాలువ : కర్నూలు జిల్లాలో ఖరీఫ్ పంటలు 33 శాతం వర్షాధారంతో, 67 శాతం తుంగభద్ర దిగువ కాలువ నీటితో స్థిరీకరించబడి ఉన్నాయి. 16 మండలాల్లోని 194 గ్రామాల్లో ఆయకట్టు విస్తరించి ఉంది. 2022-23 సంవత్సరానికి గాను 21.283 టిఎంసిల నీటిని తుంగభద్ర దిగువ కాలువకు కేటాయించారు. ఈ మొత్తం వాటాలో తాగునీటి కోసం, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో చెరువులు, కుంటలు, ఆర్‌డబ్ల్యుఎస్ పథకాలకు నీటిని నింపేందుకు, ఖరీఫ్ సీజన్‌లో 37,584 ఎకరాలకు, రబీ పంటలకు 47,098 ఎకరాలకు జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయించిన మేరకు 2022 జులై 23 నుంచి సరఫరా చేస్తున్నారు. ఇప్పటి వరకు 18.896 టిఎంసిల నీటిని వాడుతున్నామని అధికారులు తెలుపుతున్నారు. ఇంకా 2.45 టిఎంసిల నీరు ఉంది. ఈ నీటితో రబీ పంటలు పూర్తి చేసేలా ఏప్రిల్ 10 వరకు నీరు వచ్చే అవకాశం ఉంది. ఈలోపు అన్ని తాగునీటి వనరులను నింపుకోవాలని సంబంధిత శాఖలను కోరామని అధికారులు తెలిపారు.

కెసి కెనాల్ : కర్నూలు - కడప కాలువ 306.86 కిలోమీటర్ల పొడవు కలిగి 3 జిల్లాల్లో ప్రధాన నీటి పారుదల ప్రాజెక్టుగా కర్నూలు, నంద్యాల, కడపలో విస్తరించి ఉంది. ఈ కాలువ కింద మొత్తం 2,65,628 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారు. 2021-22 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌లో 1,46,150 ఎకరాలకు, రబీ సీజన్‌లో 84,781 ఎకరాలకు నీరందించామని అధికారులు తెలుపుతున్నారు. 2022-23 సంవత్సరానికి తుంగభద్ర డ్యాం నుంచి కెసి కాలువకు రివర్ అసిస్టెన్స్ కింద 8.863 టిఎంసిల నీటిని కేటాయించారు. నీటి పారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయించిన మేరకు 2022 జులై 14 నుంచి సుంకేసుల జలాశయం ద్వారా 2 వేల క్యూసెక్కుల నీరు ఖరీఫ్ పంటలకు కెసి కాలువకు విడుదల చేశారు. ఇంకా కెసి కోటా కింద 2.45 టిఎంసిల నీరు తుంగభద్ర జలాశయంలో ఉంది. ఈ నీటిని ప్రస్తుతం రోజుకు 3 వేల క్యూసెక్కులు తీసుకుంటూ సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తున్నారు. సుంకేసుల, గాజులదిన్నె జలాశయాల మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నందున, తాగునీటి అవసరాల నిమిత్తం నీటి నిల్వకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. మరమ్మతులు చేపట్టకపోతే వర్షాకాలంలో జలాశయాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రస్తుతం సుంకేసుల జలాశయంలో 0.81 టిఎంసిల నీరు ఉంది.



సుంకేసుల జలాశయం మరమ్మతులు

సుంకేసుల జలాశయం వద్ద పూర్తిస్థాయి మరమ్మతులు, రేడియల్ క్రస్ట్ గేట్లు, స్కార్స్ స్లూయిస్, హెడ్ స్లూయిస్ విద్యుత్ ఆధునీకీకరణకు సంబంధించిన పనులు, ఆనకట్ట కుడి, ఎడమ వైపు కట్టలను పటిష్ట పరిచేందుకు పనులు పూర్తి చేయాలి. కర్నూలు జిల్లా పరిధిలోని కెసి కెనాల్ కిలోమీటరు 0.00 నుంచి కిలోమీటరు 25 వరకు కాల్వ లైనింగ్ పనులు చేసేందుకు, నంద్యాల జిల్లా పరిధిలోని 7 పనులకు రూ.513.40 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. నీటి విడుదల ముగిశాక 2023 ఏప్రిల్ 10 తర్వాత సాధారణ మరమ్మతులు చేపడతారు. మున్సిపాలిటీ వారు తాగు నీటికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అదనంగా నిర్మించుకుని తుంగభద్ర నీటిని నింపుకోవడం ద్వారా తాగునీటి సమస్యకు పరిష్కారం ఏర్పడుతుంది.

గుండ్రేవుల నిర్మాణం శాశ్వత పరిష్కారం

- గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి



కర్నూలు జిల్లాకు సాగు నీటి ప్రాజెక్టులు లేవు. శాశ్వత పరిష్కారం లేదు. కనీసం బడ్జెట్‌లో ఆశించిన నిధుల కేటాయింపు లేదు. జిల్లాలో ఆర్థిక మంత్రి ఉన్నా నిధులు శూన్యం. కర్నూలు జిల్లాలో 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా ఒక్కరు కూడా తాగు, సాగు నీటి గురించి అసెంబ్లీలో నోరు మెదపడం లేదు. బడ్జెట్‌ను సవరించి కర్నూలు జిల్లాకు కనీసం రూ.1000 కోట్ల నిధులు కేటాయించి సాగు, తాగు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలి. మున్సిపల్ అధికారులు కనీసం వేసవి కాలానికి ప్రత్యామ్నాయ చర్యలైనా తీసుకుని నగర ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి.

మే 20 నాటికి

సరిహద్దు రాళ్ల ఏర్పాటు

- చీఫ్ సెక్రటరీ డాక్టర్ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

మే 20 నాటికి సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసే ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను చీఫ్ సెక్రటరీ డాక్టర్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సెక్రటరీ డాక్టర్ జవహర్ రెడ్డి సమీక్షించారు. అనంతరం కలెక్టర్ పి.కోటేశ్వర రావు సంబంధిత అధికారులతో మాట్లాడారు. హౌసింగ్‌కు సంబంధించి పనులు బాగా చేస్తున్నారని, ఇంకా బాగా పని చేసి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. అమృత్ సరోవర్ కింద మండలాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను ఏప్రిల్ నెల చివరి నాటికి పూర్తి చేసేలా చూడాలని డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డిని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సిపిఒ అప్పల కొండ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి-ఆలూరు

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 12 నెలల వేతనాలను ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. గురువారం ఆలూరులోని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు స్వగృహంలో ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద స్వచ్ఛభారత్ కార్మికులతో కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడారు. గ్రామాల్లో అపరిశుభ్రతతో ప్రజలు అనారోగ్యం పాలవకుండా కష్టపడే స్వచ్ఛభారత్ కార్మికులకు 12 నెలలైనా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రూ.10 వేలు వేతనం పెంచి ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపజేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణస్వామి, నాయకులు కృష్ణ, మద్దిలేటి, కార్మికులు ప్రేమ రాజు, వీరభద్ర, గాదిలింగ పాల్గొన్నారు.



మంత్రి గుమ్మనూరు జయరాంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

హైర్ బస్ కార్మికులకు వేతనాలు పెంచాలి...

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

హైర్ బస్ కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు డిమాండ్ చేశారు. గురువారం హైర్ బస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి సుబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి భాస్కర్‌కు వేతనాలు పెంచాలని డిమాండ్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. కనీస వేతనం నెలకు రూ.20 వేలు ఇవ్వాలని తెలిపారు. సంవత్సరంలో రెండు జతల బట్టలు ఇవ్వాలని, పిపిసి పెట్టినప్పుడు డ్రైవర్‌కు వేతనం కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండగ అడ్వాన్సులు, ఒక నెల బోనస్ ఇవ్వాలని కోరారు. బస్ డ్రైవర్లు గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న ప్రభుత్వం వారికి ఏమాత్రం సహకరించడం లేదని తెలిపారు. హైర్ బస్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.



డిమాండ్ నోటీసు అందజేస్తున్న నాయకులు



జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లు, స్కిటర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

నేటి నుండి 'జగనన్నే మా భవిష్యత్తు' : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

నేటి నుండి జరగబోయే 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హఫీజ్ ఖాన్ కోరారు. గురువారం కర్నూలు నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో జగనన్న మా నమ్మకం నువ్వే కార్యక్రమాన్ని సన్నద్ధత కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డ్ నాయకులకు, గృహ సారధులకు, కన్వీనర్లకు, మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను, పాంప్లెట్స్, పెన్స్, స్టిక్కర్స్, కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సిత్రా సత్యనారాయణమ్మ, నాయకులు మద్దయ్య, అనిల్, కార్పొరేటర్లు నగరూరు శ్రీనివాసరావు, షాషావలి, ఖాదర్, షేక్ అహ్మద్, కైపా పద్మలత, కన్వీనర్లు, గృహసారదులు, హాజరయ్యారు. **క్రిష్ణగిరి :** మండలంలో ఈ నెల 7వ తేది నుండి 14 వరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మండల అధ్యక్షులు డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి కేశ సుభాషిని తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు క్రిష్ణగిరి మండల గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ ఆర్‌బి వెంకట రాముడు, యూత్ కన్వీనర్ లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాడమిక్ సైనికుడు ఆచార్య రంగారెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆచార్య రంగారెడ్డి ఒక అకాడమిక్ సైనికునిగా తన జీవితాన్ని గడిపారని రాయలసీమ ఆర్థిక సంఘం ఉపాధ్యక్షులు ఆచార్య మన్సూర్ రెహమాన్ తెలియజేశారు. బుధవారం రాత్రి నగరంలోని తెలుగు తోటలో ఆచార్య రంగారెడ్డి సంస్మరణ సభ జరిగింది. పలువురు ఆర్థికవేత్తలు సామాజికవేత్తలు మేధావులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కల్కూర, ఆచార్య మన్సూర్ రెహమాన్లు మాట్లాడారు. తెలుగు భాషా వికాస ఉద్యమ కార్యదర్శి జెఎస్‌ఆర్‌కె.శర్మ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆకుపోగు వెంకటస్వామి, విరామ డిఎస్పి పాపారావు, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బడేసాహెబ్, అధ్యాపకులు డాక్టర్ ఎల్లాకృష్ణ, యువ ఆర్థికవేత్త డాక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివాళ్ళులర్పిస్తున్న దృశ్యం

జూనియర్ కళాశాలల

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నిబంధనలకు విరుద్ధంగా ద్వితీయ సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆర్ఐఒ ఎస్‌వివిఎస్ గురువయ్య శెట్టిని వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రంగప్ప, నగర అధ్యక్షులు అమర్ మాట్లాడుతూ జిల్లాలో కొన్ని జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం తరగతులు నిర్వహించడం దుర్మార్గమైన ప్రక్రియ అన్నారు. మార్చి 28న ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పూర్తి కాగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జీవో జారీ చేయకమునుపే జిల్లాలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ రెండవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు సెలవులు ఇవ్వలేదన్నారు. కేవలం మూడు రోజులు మాత్రమే సెలవులు ఇచ్చి సోమవారం ఈ నెల 3 నుంచి కాలేజీకి రావాలని విద్యార్థులను ఒత్తిడి గురి చేస్తున్నారని అన్నారు. ఇది ఇలానే ప్రతి సంవత్సరం రిపీట్ అవుతుందని,జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఐఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాటికాపరుల సమస్యలపై ఉద్యమం

- కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ

ప్రజాశక్తి - కోడుమూరు : కాటికాపరుల సమస్యల పరిష్కారానికి ఊరూరా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేద్దామని కాటికాపరి, గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ పేర్కొన్నారు. గురువారం కోడుమూరులోని సంత మార్కెట్ వద్ద ఉన్న సుందరయ్య భవన్‌లో కేజీబీఎస్ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటికాపరులను, గుంతలు తీసే వృత్తిదారులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ మార్చి 20న రాష్ట్ర రాజధానిలో పాలకులు గుర్తించేలా ఇప్పటికే మొదటిదపా ఉద్యమాన్ని నిర్వహించామన్నారు. కొనసాగింపుగా హక్కులు దక్కే దాకా కాటికాపారులందరినీ ఐక్యపరిచి ఊరూరా ఉద్యమాన్ని తీవ్రతరం చేద్దామన్నారు. సమావేశంలో వీరాస్వామి, పెద్దన్న, మారెన్న, చిన్న శేషన్న, మారెప్ప, యేసు, లక్ష్మన్న, మద్దిలేటి, సుధాకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా కందుకూరి షాపింగ్ మాల్ ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నగరంలోని కందుకూరి వస్త్ర షాపింగ్ మాల్‌ను సినీ నటి, యాంకర్ అనసూయ, హీరోయిన్ హెబ్బా పటేల్‌లు గురువారం ప్రారంభించారు. అనసూయ, హెబ్బా పటేల్‌ను చూసేందుకు ప్రేక్షకులు పెద్ద ఎత్తున వచ్చారు. అలాగే ప్రారంభోత్సవంలో ఎమ్మెలే హఫీజ్ ఖాన్, మేయర్ బివై రామయ్య, టిజి వెంటేష్, మైపర్ సతీష్ పాల్గొన్నారు. అనంతరం అనసూయ మాట్లడుతూ కర్నూలుకు రావడం సంతోషంగా ఉందని, సినిమాల్లో బిజీగా ఉన్నందునే ఈటీవీ జబర్దస్త్ షోకి దూరమయ్యానని అన్నారు. ఉగ్గాని బజ్జీలు తినేందుకు కర్నూలుకు మరోసారి వస్తానని తెలిపారు. కందుకూరి వస్త్రదుకాణం చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కర్నూల్ ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందించడం కోసం మాల్ ప్రారంభించామన్నారు.



మాట్లాడుతున్న సినీ నటి, యాంకర్ అనసూయ

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : పదో తరగతి పరీక్షలు గురువారం కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి వెల్లడించారు. 28849 మంది విద్యార్థులు హాజరు కాగా 333 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వెల్లడించారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తుగ్గలి : వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుగ్గలి వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుందని అన్నారు. మెదడులో ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రం (హైపోతలామస్) దెబ్బతిని వడదెబ్బకు గురవుతారని చెప్పారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు బయటకు రాకూడదని తెలిపారు. వడదెబ్బ తగిలితే వెంటనే ఆస్పత్రికి తరలించి సూచనల మేరకు వైద్యం తీసుకోవాలని కోరారు.

'అరుణాచలం'కు ఇందిరా ఎసి, సూపర్ లగ్జరీ బస్సులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : మే 5న పౌర్ణమి సందర్భంగా కర్నూలు నుండి అరుణాచల క్షేత్రానికి ఇంద్ర ఏసి బస్సు, 3 సూపర్ లగ్జరీ బస్సులు, ఆదోని, ఎమ్మిగనూరు నుండి సూపర్ లగ్జరి బస్సులను నడుపుతున్నామని జిల్లా ప్రజారవాణా అధికారి టేకీ. వెంకటరామం గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు నుండి రాను, పోను ఎసి బస్సుకు రూ.2500, సూపర్ లగ్జరీ బస్సుకు రూ.2000గా ఛార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజరు(ట్రాఫిక్), కర్నూలు... 7382871131, డిపో మేనేజరు 99592 25794, ఎంఒ సూపరెంటెండ్ (ట్రాఫిక్), ఆదోని 9676654543, డిపో మేనేజరు 9959225797, డిప్యూటీ సూపరెంటెండ్ (ట్రాఫిక్), ఎమ్మిగనూరు 7382874058 డిపో మేనేజరు 9959225796 నంబర్లు సంప్రదించాలన్నారు.

నేడు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పర్యటన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. శుక్ర, శనివారాల్లో జిల్లాలో పలు పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు, టెన్త్ పరీక్ష నిర్వహణపై పర్యవేక్షించనున్నారు.

సచివాలయాన్ని ఎంపిపి తనిఖీ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : కర్నూలు మండలంలోని ఉల్చాల గ్రామంలో 1వ సచివాలయాన్ని కర్నూల్ మండల ఎంపిపి డి. వాసు వెంకటేశ్వరమ్మ, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, ఉప సర్పంచ్ వాసన్నతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఏఈఓ, వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. మిగతా సిబ్బంది ఎవరూ విధుల్లో లేనట్లు గుర్తించారు. వారు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది మధ్యాహ్నానికే ఇంటి బాట పడుతున్నారని తమకు అందిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించామన్నారు. 2వ సచివాలయంలో ఇంజనీరింగ్‌అసిస్టెంట్ ఒక్కరు మినహా ఎవరు లేరని తనిఖీలో తేలిందన్నారు. వీరిపైన ఎంపీడీవో, జడ్పీ సీఈవోకి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశామన్నారు.

ప్రజల వద్దకే పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత జగనన్నకే సాధ్యమైందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం కర్నూలు మండలం పసుపల గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన 104 నూతన వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కర్నూలు ఎంపీపీ వాసు వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ నెహమీయ, జడ్పిటిసి ప్రసన్నకుమార్, సర్పంచ్ విద్యాసాగర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు. **క్రిష్ణగిరి :** మండలంలోని టి గోకులపాడు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని డాక్టర్ మహేశ్వర ప్రసాద్ అధ్యక్షతన జడ్పిటిసి కేశ సుభాషిని, మండల అధ్యక్షుడు కంగాటి వెంకటరామిరెడ్డిలు ప్రారంభించారు. తహశీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మోహన్ కుమార్, ఎంపీటీసీ రామేశ్వరమ్మ, వైద్య సిబ్బంది, గోకులపాడు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గడప వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో ఇళ్ల వద్దకే పథకాలు వచ్చేలా జగనన్న పాలన సాగుతోందని, జగన్ అంటేనే సంక్షేమ రాజ్యమని కోడుమూరు ఎమ్మెల్యే జగదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్ లెట్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపిపి వెంకటేశ్వరమ్మ, వాసు, వైస్ ఎంపీపీ నెహెమ్యా, జడ్పిటిసి ప్రసన్న కుమార్, వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, వ్యవసాయ శాఖ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, ఉల్చాల సర్పంచ్ సాగర్, ఎంపీడీవో భాస్కర నాయుడు, ఈఓఆర్‌డి నాగేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **తుగ్గలి :** ప్రజా సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని దేశాయ్ తండాలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం వైసిపి మండల కమిటీ అధ్యక్షులు జిట్ట నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్పిటిసి పులికొండ నాయక్, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ సోమశేఖర్ రెడ్డి,వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంత దేవి, విద్యా కమిటీ చైర్మన్ గుంత రాఘవేంద్ర, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే

జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్


గోడపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో 'జగనన్న మా భవిష్యత్తు మీతోనే' కార్యక్రమం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే కార్యక్రమం శుక్రవారం నుంచి 14 రోజులపాటు ఆదోని నియోజకవర్గంలో నిర్వహించనున్నామని తెలిపారు. పార్టీ క్యాడర్, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పని చేసి గత ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వానికి తేడాను ప్రజలకు వివరిస్తూ మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, చంద్రకాంత్ రెడ్డి, కౌన్సిలర్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - గోనెగండ్ల


మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్

గ్రంథాలయాల అభివృద్ధిలో గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. గురువారం గోనెగండ్ల మేజర్ పంచాయతీలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బి.గిరిబాబు ఆధ్వర్యంలో 'గ్రంథాలయాల అభివృద్ధి - ప్రజల భాగస్వామ్యం' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సుభాష్ చంద్రబోస్ హాజరయి మాట్లాడారు. గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించడంతోపాటు ఉద్యోగావకాశాలు పొంది విజయం సాధించే సోపానాలుగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న బడెట్‌లో రూ.45 లక్షలను కేటాయించి గోనెగండ్ల గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ సర్పంచి నాగేశ్ నాయుడు, వైసిపి నాయకులు మురళీ నాయుడు, ఎంపిటిసి తాయప్ప, హుస్సేన్, పటేల్, బుట్టా గోవిందు, గాజులదిన్నె నాగరాజు పాల్గొన్నారు.

బెల్లగుండు ఆంజనేయ స్వామి రథోత్సవం

ప్రజాశక్తి-ఆలూరు

పట్టణంలోని శ్రీబెల్లగుండు ఆంజనేయ స్వామి రథోత్సవం గురువారం రాత్రి వైభవంగా సాగింది. ఉదయం నుంచే స్వామి వారిని లక్ష తమల పాకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలూరు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున రథోత్సవం వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

హత్తిబెళగల్‌లో : మండలంలోని హత్తి బెళగల్ గ్రామంలో వెలసిన శ్రీసోమలింగేశ్వర స్వామి రథోత్సవం రాత్రి వైభవంగా సాగింది. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - కౌతాళం


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు, బలహీన వర్గాల కాలనీల్లో కొత్తగా ఆలయ నిర్మాణాలు చేపట్టడానికి జిల్లా దేవదాయ శాఖ సహాయక కమిషనర్ ఆదిశేష నాయుడు గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కౌతాళం ఎస్సీ కాలనీలో గల బసవ లింగేశ్వర స్వామి ఆలయం, బీసీ కాలనీలో గల గంగపుత్ర, బీరా లింగేశ్వర, సుంకలమ్మ దేవి, త్రయంబకేశ్వర స్వామి ఆలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిటిడి కల్పించిన ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత దేవాలయ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా దేవదాయ భూములు అన్యక్రాంతమైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి మాట్లాడారు. ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి సహకారంతో దేవదాయ శాఖ దృష్టికి తీసుకెళ్లి మండలంలోని వెనుకబడిన ప్రాంతాల్లోని దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి రామలింగ స్వామి, మాజీ సర్పంచి అవతారం, వైస్ సర్పంచి తిక్కయ్య, ఉరుకుంద దేవస్థానం పాలక సభ్యులు యంకోబా, నాయకులు ఉమాపతి, సమ్మద్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే జగనన్న ఆశయం

- 'ఫ్యామిలీ డాక్టర్' ద్వారా వైద్య సేవలు
- వైసిపి నాయకులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


మంత్రాలయంలో వాహనాన్ని ప్రారంభిస్తున్న సీతారామిరెడ్డి


చిప్పగిరిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్ జమీల్ అహ్మద్

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని వైసిపి నాయకులు, ఎమ్మిగనూర్ ఆర్‌టిసి డిపో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కాచాపురం గ్రామంలో 'ఫ్యామిలీ డాక్టర్' విధానం కోసం 104 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఉచిత వైద్యం, పరీక్షలు, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని రెండు ప్రాథమిక వైద్య కేంద్రాల ద్వారా ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఒక్కో వైద్య కేంద్రం నుంచి ఇద్దరు వైద్యులు ఉండే విధంగా చర్యలు చేపట్టారని, వారు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. వివిధ రకాల జబ్బులతో వచ్చే వారికి సకాలంలో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని వైద్యులకు సూచించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ హేమలత, డాక్టర్ గోవిందమ్మ, డాక్టర్ సురేష్, ఎంపిహెచ్ఒలు వెంకటేశ్వర్లు, మాధవ స్వామి, భారతి, ఎఎన్ఎంలు జయమ్మ, నాగేశ్వరి, ఎంఎల్ హెచ్‌పి ప్రభావతి, ఆశా వర్కర్లు జయమ్మ, మల్లేశ్వరి, కవిత, ప్రభులమ్మ పాల్గొన్నారు.

చిప్పగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మారుమూల గ్రామాలకు సైతం వైద్యం అందించాలని ఇంటి వద్దకే డాక్టర్లను పంపించడం సంతోషించదగ్గ విషయమని వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, ప్రభుత్వ డాక్టర్ జమీల్ అహ్మద్ తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఫ్యామిలీ డాక్టర్'ను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సర్పంచి పచ్చర్లపల్లి లక్ష్మీదేవి, తనయుడు గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. మహిళలకు, వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యం కోసం నిరంతరం కష్టపడే ముఖ్యమంత్రి దొరకడం అదృష్టమన్నారు. చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా పట్టణానికి వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ బాధ లేకుండా జగనన్న ఇంటి వద్దకే వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్మకానికి మారు పేరు జగన్

- వైసిపి రాష్ట్ర యువ నేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

నమ్మకానికి, భవిష్యత్తుకు మారు పేరుగా జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆదరణ పొందుతున్నారని వైసిపి రాష్ట్ర యువ నేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో 'మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న' గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శుక్రవారం నుంచి 20 వరకు 14 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయ కో కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలనపై అభిప్రాయం సేకరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, పెద్దకడబూరు మండల నాయకులు పాల్గొన్నారు.

క్రీడల వల్ల స్నేహాలు బలపడతాయి

- వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

క్రీడల వల్ల స్నేహ బంధాలు బలపడడంతో పాటు ఆరోగ్యాలకు కూడా క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. బెల్డోన గ్రామంలో భీమలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా క్రికెట్ నిర్వాహకులు గోవర్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో గత వారం నుంచి క్రికెట్ పోటీలు నిర్వహించారు. గురువారం గుంతకల్లుకు చెందిన టికెఆర్ జట్టుకు గుమ్మనూరు నారాయణ రూ.25 వేలు స్పాన్సర్ చేసి వారికి అందజేశారు. రెండో బహుమతి గుంతకల్లుకు చెందిన మహాలక్ష్మి ఫర్నీచర్స్ జట్టుకు కెపిఆర్ సిఇఒ హరికృష్ణ యాదవ్ రూ.15 వేలతోపాటు ట్రోఫీని అందజేశారు. క్రికెట్ నిర్వాహకులు గోవర్ధన్ యాదవ్, సాయిలు గుమ్మనూరు నారాయణను ఘనంగా సన్మానించారు. అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, గుంతకల్లు సూరి, శ్రీధర్, బాలాజీ, సతీష్, నారి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఘనంగా రమేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు


కేక్ కట్ చేస్తున్న రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని వంశీ చైతన్య నర్సింగ్ హోమ్ మేనేజింగ్ డైరెక్టర్, యాదవ సంఘం స్టేట్ జాయింట్ సెక్రటరీ రమేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను గురువారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు సరసమైన ధరలకు నర్సింగ్ హోమ్ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్లుకుంటలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

శ్రీహనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని కల్లుకుంట బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. గురువారం ఈడిగ రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచి ఈడిగ సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వైసిపి కార్యకర్తలు కటిక మహ్మద్, జెల్లమ్మ గారి తిక్కన్న, గంజల్లి బడే సాబ్, ఉప్పర నాగేష్ పాల్గొన్నారు.

సోదర భావంతో మెలగాలి

- వైసిపి మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి

ప్రజాశక్తి - కౌతాళం

హిందూ, ముస్లింలు సోదరభావంతో మెలగాలని, అప్పుడే లౌకికత్వాన్ని చాటి చెప్పవచ్చని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి, మాజీ ఎంపిటిసి బసవరాజ్ తెలిపారు. గురువారం రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు చౌదరి బసవరాజ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామంలో జామియా మసీదు, మదీనా మసీదు, నురానీ మసీదు, అక్సా మసీదులో మగ్రిబ్ నమాజ్ అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మత సామరస్యాన్ని చాటి చెప్పడంలో కౌతాళం ప్రజలు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఇదిలాగే కొనసాగించాలని కోరారు. సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, వైసిపి నాయకులు వెంకట రామరాజు, అబ్దుల్ సమ్మద్ పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందు ఇస్తున్న చౌదరి బసవరాజ్

సంక్షేమ ఫలాలందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

రాష్ట్రంలో ఇంత గొప్ప సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఉప్పర కల్యాణ మండపంలో నియోజకవర్గ జెసిఎస్, సచివాలయ కన్వీనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కన్వీనర్లు, గృహ సారథులదేనని తెలిపారు. అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లాగా కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. గత టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో అర్హులైన పేదల వద్ద లంచాలు తీసుకొని అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఈనెల 13 నుంచి 'జగనన్నకు చెబుతామ'నే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని లబ్ధిదారుల సమస్యలను నేరుగా జగనన్న దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, మండల కన్వీనర్లు శివప్ప గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, వైసిపి పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, కోశాధికారి తారా రాజశేఖర్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మండల యూత్ ప్రెసిడెంట్ బందే నవాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బి.మన్సూర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు షబ్బీర్ అహ్మద్, బంగి శ్రీరామ్, మనోహర్ రెడ్డి, చాంద్ బాష, కాశీవిశ్వనాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు వెంకట్ రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, సత్యన్న స్వామి, నాగిరెడ్డి, దొరబాబు, గిడ్డయ్య పాల్గొన్నారు.


వర్షం రాకతో నిలిచిన నీరు

ఆదోనిలో వర్షం

- చల్లబడిన వాతావరణం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో వర్షం పలుకరింపుతో వాతావరణం చల్లబడింది. గురువారం మధ్యాహ్నం నుంచి మొదలైన వర్షం సాయంత్రం 5 గంటల వరకు ఏకధాటిగా కురిసింది. వర్షపు జల్లులతో పరిసరాలన్నీ నీటితో తడిసి పల్లపు ప్రాంతాల్లో నీరు చేరింది. ఉరుములు, మెరుపులతో, ఈదురు గాలులతో వర్షం దంచికొట్టింది. ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ అధికారులు విద్యుత్‌ను నిలిపేశారు. ఏప్రిల్ మాసంలో ఆదోని డివిజన్‌లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు చేసుకుంటున్నాయి. ఎండలు దంచికొడుతుండడంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రధాన వీధులన్నీ జనాల్లేక బోసిపోతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో బయటకు రావాలంటేనే వేడికి, ఉక్కపోతుతో ఉక్కిరి బిక్కిరి అయ్యే వారికి ఈ వర్షంతో ఉపశమనం కలిగింది. ఫ్యాను ఉంటేనే ఇంట్లో ఉండే పరిస్థితి. ముందస్తుగానే విస్తారంగా వర్షం కురవడంతో వ్యవసాయ పనులకు కూడా అనుకూలంగా మారిందని పలువురు చెబుతున్నారు.

గాలి వాన బీభత్సం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - కౌతాళం

ఉరుములు, మెరుపులు, గాలి, వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. మండలంలోని నదిచాగి గ్రామంలో గురువారం కురిసిన వర్షానికి వరి పంట దెబ్బ తినడమే కాకుండా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఇంటి వద్ద ఉన్న పత్తి, మిరప తడిసి ముద్దయింది. 15 రోజులకు చేతికి వచ్చే వరి పంటపై వడగండ్ల వాన కురవడంతో గింజలు నేలపై రాలాయి. పంట పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రైతులతో పాటు విద్యుత్ శాఖకు నష్టం జరిగింది.





ఘనంగా బీవీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నందవరం

మండలంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బీవీ పుట్టినరోజు వేడుకలను టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్ స్వగృహంలో కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బీవీ ఎమ్మిగనూరు తాలూకాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలోనూ బీవీ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు మస్తాన్, గడ్డం నాగన్న, బోయ వీరేష్, వడ్డే గోపాల్, రెహ్మాన్, నాగప్ప, కిషోర్, గోవిందు, వెంకటేష్, మహేష్, ముత్తు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు రాందాస్ గౌడ్, కలీముల్లా, రంగస్వామి గౌడ్, మైనార్టీ నాయకులు తురేగల్ నజీర్ అహ్మద్ మాట్లాడారు. అనంతరం టిడిపి కార్యాలయ ఆవరణలో బాణసంచా పేల్చి 41 కిలోల కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.


నందవరంలో కేక్ కట్ చేస్తున్న నాగరాజు గౌడ్


ఎమ్మిగనూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు చర్యలు

- శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

ప్రజాశక్తి మంత్రాలయం

మండు వేసవిలో సూర్య ప్రతాపం నుంచి భక్తులకు రక్షణ కల్పించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆదేశాలు జారీ చేశారు. గురువారం శ్రీమఠం ముఖద్వారం ఎదురుగా ఉన్న మధ్వ కారిడార్‌కు కుడి వైపున ఉన్న పరిమళ ప్రసాదం కౌంటర్‌ను తనిఖీ చేశారు. భక్తులకు ప్రసాదం సక్రమంగా అందుతుందా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. మధ్వ కారిడార్‌లో ప్రధాన ఆర్చి నుంచి శ్రీమఠం ముఖద్వారం వరకు నడిచి వచ్చే భక్తులకు కాళ్లు కాలకుండా ఉండేందుకు మ్యాట్‌లు వేసినా ఇరువైపులా కూల్ పెయింట్ వేసి వేడిమి నుంచి కాళ్ల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చలువ పందిళ్ల మాదిరిగా ఎండ తీవ్రత నుంచి భక్తులకు రక్షణ కల్పించేందుకు షామియానాలను ఒక వైపు మాత్రమే వేయాలని ప్రత్యేకంగా డ్రాయింగ్ వేసి చూపించారు. పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావును, ఇఇ సురేష్ కోనాపూర్‌ను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు మండుతున్నాయని, ఇక మే నెల ఎలా ఉంటుందో ఆలోచించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. వరుసగా సెలవులు ఉన్నందున భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలని తెలిపారు. సిబ్బందికి ఇతర విధులు పురమాయించడంపై దృష్టి సారించాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, ద్వారపాలక అనంతస్వామి ఉన్నారు.

భక్తులతో ముచ్చటించిన పీఠాధిపతులు: శ్రీరాఘవేంద్రస్వామి దర్శనార్థమై వచ్చిన భక్తులతో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ముచ్చటించారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీమఠం ముఖద్వారం నుంచి ప్రధాన ఆర్చి వరకు ఎండ వేడిమితో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలుసుకునేందుకు వచ్చారు. భక్తులు కొందరు నమస్కరించడంతో వారికి ఆశీస్సులు అందిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. ఆయన


సిబ్బందితో మాట్లాడుతున్న పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 1240/ 2022

K.సుధాకర్ రెడ్డి. ...వాది

-Vs-

P. సుభాన్ బాషా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

P.సుభాన్ బాషా తండ్రి P. సబీసాబ్ @ చిన్న నబీసా, వ్యాపారం, R/o ఇంటి నెం. 81/ 297-1, వివేక్ నగర్, కల్లూరు, కర్నూలు.

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 7,32,000/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల 27-06-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 27-06-2023

B.**శ్రీకాంత్,**
V. **భార్గవ్,**
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P NO. 12/ 2023

సుంకు. ప్రసన్న రాణి. ...అర్జీదారురాలు

-Vs-

యం.సుమన్ కుమార్ వగైరా. ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు I.P లో అర్జీదారు అయిన సుంకు. ప్రసన్న రాణి భర్త లేట్ S. నాగేంద్ర ప్రసాద్ R/o 45 24 R5, ట్రినిటీ స్కూలు దగ్గర అశోక్ నగర్ కర్నూలు. అను ఆమెకు తనను దివాళ దారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టు లో దివాళ అర్జీదాఖలు చేసినది. ఇందులో అర్జీదారు అయిన నీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల 8-5-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 8-05-2023

B.**శ్రీకాంత్,**
V.**భార్గవ్,**
అర్జీదారురాలు పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్ట్ లో

I.A.262/2021 in I.A.204/2021 in O.S.1149/2021

1.టి.రాములమ్మ మరియు వగైరాలు.
...అర్జీదారులు/వాదులు

ఎదిరే

1. బోయ మల్దకంటి తిమ్మప్ప మరియు వగైరాలు.
...రెస్పోండెంట్స్/ప్రతివాదులు

రెస్పోండెంట్ నెం.1 /ప్రతివాది నెం.1 కు నోటిస్

To

బోయ మల్దకంటి తిమ్మప్ప, S/o బోయ కుక్కల శంకర్ వయసు 21 సం.లు. ఇ.నెం.4-279సి, పడమర బి.సి. కాలనీ, ఉమామహేశ్వర రెడ్డి నగర్, గూడూరు గ్రామం & మండలం. కర్నూల్ జిల్లా.

ఇందు మూలముగా నీకు తెలియజేయడము ఏమనగ, పై నెంబర్ అర్జీదారులు మీరు కోర్ట్ ఉత్తర్వులు ఉల్లంగించినందుకు గాను, వాటిని అమలు చేయుటకు పోలీసు రక్షణ కోరుతు పై అర్జీ దాఖలు చేసి ఉన్నారు. సదరు అర్జీ విషయములో రెస్పోండెంట్ నెం.1/ ప్రతివాది నెం.1 అయిన నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 28.04.2023 వ తేదీనా ఉదయం 10:30 గంటలకు హాజరు, స్వయముగా గాని, వకీలు ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోన వచ్చును. లేని యెడల విషయము నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు.

వాయిదా తేదీ: 28.04.2023.

వై.జయరాజు, M.A.B.L.,
Advocate,
64/104, Fort, Kurnool.-518001
(మొబైల్ No.9440294559)
అర్జీదారుల పరం వకీలు

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్ట్ లో

I.A.261/2021 in I.A.204/2021 in O.S.1149/2021

1.టి.రాములమ్మ మరియు వగైరాలు.
...అర్జీదారులు/వాదులు

ఎదిరే

1. బోయ మల్దకంటి తిమ్మప్ప మరియు వగైరాలు.
...రెస్పోండెంట్స్/ప్రతివాదులు

రెస్పోండెంట్ నెం.1 /ప్రతివాది నెం.1 కు నోటిస్

To

బోయ మల్దకంటి తిమ్మప్ప, S/o బోయ కుక్కల శంకర్ వయసు 21 సం.లు. ఇ.నెం.4-279సి, పడమర బి.సి. కాలనీ, ఉమామహేశ్వర రెడ్డి నగర్, గూడూరు గ్రామం & మండలం. కర్నూల్ జిల్లా.

ఇందు మూలముగా నీకు తెలియజేయడము ఏమనగ, పై నెంబర్ అర్జీదారులు మీరు కోర్ట్ ఉత్తర్వులు ఉల్లంగించినందుకు గాను మిమ్ములను Civil Prison కు పంపవలెనని కోరుతు పై అర్జీ దాఖలు చేసి ఉన్నారు. సదరు అర్జీ విషయములో రెస్పోండెంట్ నెం.1/ ప్రతివాది నెం.1 అయిన నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 28.04.2023 వ తేదీనా ఉదయం 10:30 గంటలకు హాజరు, స్వయముగా గాని, వకీలు ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోన వచ్చును. లేని యెడల విషయము నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు.

వాయిదా తేదీ: 28.04.2023.

వై.జయరాజు, M.A.B.L.,
Advocate,
64/104, Fort, Kurnool.-518001
(మొబైల్ No.9440294559)
అర్జీదారుల పరం వకీలు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా కర్నూలు గ్రామ ప్రజలకు తెలియజేయడము ఏమనగా, మా కక్షిదారుడైన కర్నూలు గ్రామము, గణేష్‌నగర్,నాగిరెడ్డి రెవెన్యూకాలనీ, ఇంటి.నెం.87/1109-6-ఎ, మేడపైన కాపురస్తుడు కొత్తకాప నాగిరెడ్డి కుమారుడు, కొత్తకాప మాధవ క్రిష్ణారెడ్డి గారి పరంగా తెలియజేయు జనరల్ నోటీసు ఏమనగా. మా కక్షిదారుడు షెడ్యూలు దాఖలా ఆస్తిని కర్నూలు గ్రామం, రెవెన్యూకాలనీ-2, ఇంటి.నెం. 87/1194-6, కాపురస్తుడు నల్లబోలు సోమిరెడ్డి కుమారుడు నల్లబోలు గోపాల్‌రెడ్డి గారితో విక్రయించు కొనుటకు ఖరారుపడినాడు. 2,3 రోజులలో విక్రయ దస్తావేజు వ్రాయించుకొని రిజిష్టరు తీసుకొనులాగున తీర్మానం చేసుకున్నాడు. కావున ఈ షెడ్యూలు ఆస్తిపైన ఎవరికైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన తేది నుండి 3 రోజుల లోపల మాకుకాని, మాకక్షిదారునకు గాని తెలుపుకొనవలెను. లేని యెడల మాకక్షిదారుడు రిజిష్టరు చేసుకొనబడును అని తెలియజేయడమైనది.

షెడ్యూలు

కర్నూలు డి.కల్లూరు సబ్.డి.కర్నూలు సిటి మున్సిపల్ కార్పోరేషన్ నెం.87వ వార్డులో సర్వే నెం.687-ఎ3, రామ్ ప్రియనగర్‌లోని ప్లాటు నెం.177.
తూర్పు : ప్లాటు నెం.177-ఎ.
పడమర : 33 అడుగుల వెడల్పు గల రోడ్డు
ఉత్తరం : 33 అడుగుల వెడల్పు గల రోడ్డు
దక్షిణం : ప్లాటు నెం.187.
ఈ హద్దులకు లోనైన తూర్పు-పడమర:40 అడుగులు
ఉత్తరం- దక్షిణం : 55 అడుగులు లేక 2,200 చ.అడుగులు లేదా 244.44 చ.గజాలు.

బి.మురళీమోహన్,
అడ్వకేటు, కర్నూలు
మొబైల్ నెం.9949987566

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

M.V.O.P .NO. 74//2021

వెంకటరమణరాజు. ...అర్జీదారు

-Vs-

జి.వేణుగోపాల్ వగైరా. ...రెస్పాండెంట్లు

3,5 వ రెస్పాండెంటుకు నోటీసులు

3).వి.రవిశంకర్ తండ్రి వి.సుబ్బారాయుడు, కారు ఓనరు, బేరింగ్ నెం.ఎ.పి.21క్యు -8686, ఇంటి.నెం.45/141-ఎ-33-ఎ,రామలింగేశ్వరనగర్, కర్నూలు.
5).వి.సుదర్శన్ తండ్రి వి.బుచ్చన్న ఇంటి.నెం.79-4-17, యన్.టి.ఆర్.నగర్, కర్నూలు.

పై నంబరు M.V.O.P లో అర్జీదారు తనకు రోడ్డు ప్రమాదములో జరిగిన గాయములకు నష్టపరిహారము రూ. 10,00,000/- లు, మరియు ప్రమాదం జరిగిన రోజు నుండి నేటి వరకు 18% ప్రకారము వడ్డీ తో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతు అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 3వ,5వ రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 28-4-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-4-2023

బి.దేవపాల్,
శ్రీమతి ఆర్.కరుణజ్యోతి,
అర్జీదారుల పరం న్యాయవాదు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

O.S NO.79/ 2021

K.రామ లక్ష్మమ్మ. ...వాది

-Vs-

K.చంద్రకళావతి వగైరా. ...ప్రతివాది

1 నుండి 8 ప్రతివాదులకు దావా సమన్లు

1. K. చంద్రకళావతి తండ్రి K. శివరామి రెడ్డి
2. K. నాగరత్నమ్మ తండ్రి K. శివరామి రెడ్డి
3. K. రమణా రెడ్డి తండ్రి K. శివరామి రెడ్డి
4. K. వెంకటేశ్వర రెడ్డి తండ్రి K. శివరామి రెడ్డి
5. K. చిట్టెమ్మ తండ్రి K. శివరామి రెడ్డి

వీరందరూ వర్కూరు గ్రామం, కోడుమూరు మండలం, కర్నూలు జిల్లా.

6. K. శ్రీనివాస రెడ్డి తండ్రి K. శివశంకర రెడ్డి
7. K. ఈశ్వర రెడ్డి తండ్రి K. శివశంకర రెడ్డి
8. K. లోకేశ్వర రెడ్డి తండ్రి K. శివశంకర రెడ్డి

అందరూ ఇంటి నెం. 46/ 1-1-6, ప్లాట్ నం.303, హార్ట్ అండ్ బ్రెయిన్ హాస్పిటల్ దగ్గర, కర్నూలు.

పై నంబరు దావాలో వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తిని 1/ 5 వ భాగము పంచి సపరేటుగా విభాగము చేసి ఇవ్వమని మరియు రాబోయేకాలమునకు మీన్ ప్రాఫిట్స్ ఇప్పించమని, 2. సదరు ఆస్తిని కోర్టు ద్వారా కమీషనర్‌ను వేసి తనకు రావలసిన 1/ 5వ భాగం విభాగం చేసి స్వాధీనం చేయమని ఫైనల్ డిక్రీ కోరుచూ , 3. 28-04-2021 వ తేది మరియు 17-09-2021 వ తేది 11 నుండి 14 ప్రతివాదులు 15వ ప్రతివాది పేర వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు దస్తావేజు రద్దు చేయమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినది. ఇందులో 1 నుండి 8 ప్రతివాదులైన అయిన మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల 10-4-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE: Item no.1(a): Agricultural land situated in Kurnool Dist, Kurnool Registration, Kallur Sub-Registration, Kallur (m), Peddapadu Village Limits.
Sy.No. 208/1, Ac.03.00 cents
East : Land of Legal Heirs of Maddaiah, West : Land of same Sy.no, North : Land of Medum family , South : Land of Kuruva Giddaiah.
Market Value : 36,00,000/-
Item No. 1 (b) : Agricultural land situated in Kurnool Dist, Kurnool Registration, Kallur Sub-Registration, Kallur (m), Peddapadu Village Limits.
Sy.No. 208/1, Ac.00.98 cents
East : Land of same Sy.no, West : Land in Sy.no. 207, North : Land of Medum family , South : Land of Kuruva Giddaiah.
Market Value : 11,76,000/-.
Item No. 2 :
Agricultural land situated in Kurnool Dist, Kurnool Registration, Kallur Sub-Registration, Kallur (m), Peddapadu Village Limits.
Sy.No. 167, Ac. 01.50 cents
East : Land in Sy.no170,171, West : Ayyavari Gokulapadu Polimera, North : Land of Ala Thimma Reddy in the same sy.no. South : Land of Bojjamma.
Market Value : 18,00,000/-.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 10-4-2023

C.V. **రామ్ ప్రసాద్,**
K. **విజయలక్ష్మి,**
M.V. **రాజారామ్ మోహన్ రావు,**
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.